**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.05.2018.**

# రాత్రి గస్తీ పోలీస్ సిబ్బంది అప్రమత్తత - పట్టుబడ్డ ఇద్దరు దొంగలు

రాత్రి విధులు నిర్వహిస్తున్న భవానీపురం పోలీస్ సిబ్బంది అప్రమత్తత, సమయస్ఫూర్తి మరియు చాకచక్యం వలన లారీ బ్యాటరీలు దొంగిలించేందుకు ప్రయత్నించి పోలీసుల రాకతో పారిపోయేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులు పట్టుబడటం జరిగింది.

ది. 10. 5. 18న భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి గస్తీ విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. శ్రీనివాసరావు మరియు పోలీస్ సిబ్బందికి భవానీపురం లారీస్టాండ్‌లో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అక్కడ ఉన్న లారీ బ్యాటరీలు ఊడదీసే ప్రయత్నం కంటబడింది. వెంటనే చాకచక్యంగా వ్యహరించి బ్యాటరీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్న వారి వద్దకు చేరుకుని ఒక నిందితుడిని అక్కడికక్కడే పట్టుకోగా, మరో నిందితుడు అక్కడి నుండి తప్పించుకున్నాడు. వెంటనే భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పారిపోయిన మరో నిందితుడిని స్వాతి సినిమా ధియేటర్ వద్ద పట్టుకోవడంతో పాటు నిందితులు ఉపయోగించిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడ్డ ఇద్దరు నిందితులు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి సాయిరామ్ ధియేటర్ వద్ద నివసించే వేముల కోటేశ్వరరావు (20) మరియు 17 సంవత్సరాల మైనర్ బాలుడిగా వెల్లడైంది.

దొంగతనానికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకుని విధి నిర్వహణలో సమర్ధవంతంగా వ్యవహరించిన భవానీపురం పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

-- xx --